సకాలంలో అర్జీలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-కాకినాడ

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలకు సకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ కార్యక్రమంలో డిఆర్ఒ జె.వెంకటరావు, జిజిహెచ్ ఎఒ ఎన్.శ్రీధర్ తదితర అధికారులతో కలిసి జెసి అర్జీలను స్వీకరించారు. పలు అంశాలపై మొత్తం 556 అర్జీలు అందాయి.

అర్జీలు స్వీకరిస్తున్న జెసి అపూర్వ భరత్

నత్త నడకన పోర్టుల రహదారి

- రెండేళ్ల క్రితం మొదలైన పనులు
- నిలిచిన ఒక ప్యాకేజీ పనులు
- అధ్వాన రోడ్డులో ప్రయాణికుల అవస్థలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కాకినాడ సముద్ర తీరాన ఉన్న ప్రభుత్వ యాంకరేజ్ పోర్టు, ప్రైవేటు సంస్థకి చెందిన డీప్ వాటర్ పోర్ట్‌కు నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే రహదారి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అస్తవ్యస్తంగా తయారయ్యింది. ఈ నేపథ్యంలో దీన్ని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించి అభివృద్ధి చేసేందుకు 'గతిశక్తి' అనే పథకం పేరుతో విస్తరణ పనులకు పెద్ద ఎత్తున నిధులను కేటాయించింది. రెండు ప్యాకేజీల్లో ఈ పనులు నిర్వహిస్తుండగా ఒక ప్యాకేజీ పనులు బాగానే జరుగుతున్నా రెండో ప్యాకేజీ పనులు పూర్తిగా నత్తనడకన సాగుతున్నాయి. ప్రస్తుతం ఈ పనులు తాత్కాలికంగా నిలిచిపోయినట్టు అధికారులు చెప్పుకొస్తున్నారు. రెండేళ్లుగా ఈ పనులు సాగుతూనే ఉండడం వల్ల ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. గుంతల మయంగా మారడంతో తరచూ బీచ్ రోడ్డులో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో అనేకమంది గాయాలపాలై ఆసుపత్రులకు తిరుగుతున్నారు.

పనులకు రూ.557 కోట్ల నిధులు

కాకినాడ సముద్ర తీరం కేంద్రంగా అజాదీకా అమృత్ మహోత్సవ్‌లె భాగంగా గతిశక్తి పథకం కింద రోడ్డు విస్తరణ పనులను ప్రభుత్వం 2022లో మొదలు పెట్టింది. ఇందుకు రూ.557 కోట్ల నిధులు మంజూరు చేసింది. రెండు ప్యాకేజీల్లో నిర్మాణ పనులు సాగుతున్నాయి. మొదటి ప్యాకేజీలో కాకినాడ రూరల్ మండలం అచ్చంపేట సెంటర్ నుంచి పెద్దాపురం రాక్ సిరామిక్ వరకూ రూ.408 కోట్లతో 12.25 కిలోమీటర్ల మేర నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణ పనులు బాగానే సాగుతున్నాయి. ఇప్పటికే ఈ ప్యాకేజీ కింద ఫ్లయ్‌ఓవర్ బ్రిడ్జిలు, పియుబిలు, ఇతర నిర్మాణ పనులు చేస్తున్నారు. రెండో ప్యాకేజీలో అచ్చంపేట జంక్షన్ నుంచి లైట్ హౌస్ మీదుగా యాంకరేజ్ పోర్టు వరకూ రూ.149 కోట్లతో 10 కిలోమీటర్ల మేర నాలుగు లైన్లో రహదారి విస్తరణ పనులు సాగుతున్నాయి. దీనిలో భాగంగా కొంతమేర పనులు జరిపినప్పటికీ మిగిలిన పనులు రెండేళ్లుగా నత్త నడకన సాగుతున్నాయి. రెండో ప్యాకేజీ పనులను దక్కించుకున్న కాంట్రాక్టు సంస్థ 30 శాతం పనులను కూడా పూర్తి చేయలేకపోయింది. ఈ పనుల్లో భాగంగా రోడ్డును తవ్వి అలానే వదిలేయడంతో దుమ్మూ ధూళీ లేస్తూ ప్రయాణికులకు ఇబ్బందులు తెచ్చి పెడుతున్నాయి. గుంతలమైన రహదారిగా మారడంతో ఈ రోడ్డులో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రెండు పోర్టులకు నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ఇక్కడికి ఇతర దేశంలోని ఇతర రాష్ట్రాలు,రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీ వాహనాలు గ్రానైట్ రాళ్లు, ఐరన్ ఓర్, సిమెంట్, బియ్యం, నూకలు వంటివి సామర్లకోట నుంచి కాకినాడ పోర్టు వరకూ ఈ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగిస్తుంటాయి.

రెండు ప్యాకేజీలలో చేపట్టిన ఈ విస్తరణ పనులు మొదటి ప్యాకేజీలో 80 శాతం పైనే పూర్తికావస్తుంది. రెండో ప్యాకేజీ పనులు మాత్రం ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కి అన్న చందాన ఉన్నాయి. ప్రస్తుతం నిధులు కొరత ఇబ్బంది ఏమీ లేకపోయినా కాంట్రాక్టు సంస్థ నిర్లక్ష్యంతో ఈ పనులు ముందుకు సాగడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనులు ముందుకు సాగకపోవడం వల్ల కోర్టుకు వెళ్లే రహదారి పూర్తిగా అధ్వానంగా మారింది. ఇటీవల వచ్చిన తుపాను కారణంగా ఈ రోడ్డు మరింత అధ్వానంగా మారింది. దీంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. రేవు వద్ద సముద్రం నుంచి బ్యాక్ వాటర్ వచ్చే వంతెన ఇరుకుగా ఉండటం వల్ల మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రెండో ప్యాకేజీ పనులు గనుక పూర్తయితే ఈ వంతెన నిర్మాణం కూడా జరగాల్సి ఉంది. వంతెన శిథిలావస్థకు చేరడంతో ఇటీవల ఒక మత్స్యకారుడు గల్లంతై మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. దీంతో మత్స్యకారులంతా వంతెన వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. కాకినాడ సిటీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు వచ్చి వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వినిపించుకోలేదు. చివరకు సంబంధిత శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి రెండో ప్యాకేజీ పనులు త్వరితగతిన మొదలు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ వారికి తెలియజేయడంతో మొత్తంగా మత్స్యకారులు ఆందోళనను విరమించారు. ఇలా విస్తరణ పనులు పూర్తిగా జరగకపోవడంతో అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పనుల పూర్తికి తక్షణమే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

అసంపూర్తిగా ఉన్న రహదారి విస్తరణ పనులు

విద్యార్థుల మడ అడవుల సందర్శన

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కాకినాడ జెన్‌టియుకె ప్రాంగణంలో నిర్వహిస్తున్న చెకుముకి రాష్ట్రస్థాయి సైన్స్ సంబరాల రెండో రోజు సోమవారం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు జెవివి నాయకులు కోరంగి మడ అడవులను సందర్శించారు. వరంగల్ ఎన్ఐటి రిటైర్డ్ ప్రొఫెసర్ ఎ.రామచంద్రయ్య మడ అడవుల ప్రాధాన్యత గురించి వివరించారు. మడ అడవులు వరదల నుంచి పరిసర గ్రామాలను కాపాడతాయని, ఇవి సహజ ఆక్సిజన్ ఉత్పత్తి కేంద్రాలని వివరించారు. చెకుముకి రాష్ట్ర కన్వీనర్ కెఎంఎంఆర్.ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం అకాడమిక్ అంశాలపైనే కాకు విజ్ఞాన యాత్రల ద్వారా సామాజిక వికాసం కలిగించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

విద్యార్థులకు మడ అడవుల గురించి వివరిస్తున్న జెవివి నాయకులు

మడ అడవుల్లో కథారచన వర్క్ షాప్

విద్యార్థులకు ఫారెస్ట్ వద్ద 'కథా రచన' వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌నకు విద్యార్థులు బాగా స్పందించారు. అప్పటికప్పుడు విద్యార్థులు స్పందించి స్వయంగా ఇమాజినేషన్‌ను వాస్తవికతకు జోడించి కథలు రాసి కథా రచన వర్క్ షాప్ నిర్వాహకులు కేఎంఎంఆర్ ప్రసాద్, డాక్టర్ డి.బుజ్జి బాబులకు అందచేశారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకత్వం పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాకినాడ సత్య స్కాన్ అధినేత డాక్టర్ కాదా వెంకటరమణ రిటైర్డ్ ప్రొఫెసర్ కె.లక్ష్మారెడ్డి, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, యు.యుగేందర్, ఎస్‌కె.జిలాని బాషా పాల్గొన్నారు.

వేతన ఒప్పందం అమలుకు ధర్నా

ప్రజాశక్తి-కాకినాడ

సహకార ఉద్యోగ సంఘాల జెఎసి ఆధ్వర్యంలో డిసిసిబి బ్యాంకు వద్ద సోమవారం సహకార ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. అనంతరం సిఇఒ పి.ప్రవీణ్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కోశాధికారి పెంకే సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు ఆదినారాయణ మాట్లాడుతూ ఐదేళ్లకు ఒకసారి వేతన ఒప్పందం జరగాల్సింది పోయి 2019లో ఉద్యోగ సంఘాలతో జరిగిన వేతన ఒప్పందం మేరకు జిఒ నెంబర్ 36ని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లాభాలతో ముడి పెట్టకుండా హెచ్ఆర్ పాలసీ అందరికీ అమలు చేయాలని లేని పక్షంలో ఈనెల 29న నిర్వహించే చలో విజయవాడ అనంతరం దీర్ఘకాలిక సమ్మెకు సిద్ధపడతామని హెచ్చరించారు. ఎన్‌పిఎ పేరుతో ఉద్యోగులను తొలగించే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. 2019లో చేరిన ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం సర్వీస్ ఆధారంగా గ్రాడ్యుటీ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దువ్వ శేషబాబ్జి, చెక్కల రాజ్‌కుమార్, సహకార ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నరసరాజు, జిల్లా కోశాధికారి జి.అప్పలరాజు, అగ్రహారం రెడ్డి, చంటిబాబు, కోలంకి రాము, డి.సుబ్బారావు, గోవిందరెడ్డి, చిట్టియ్య, వొమ్మంగి గణేష్ పాల్గొన్నారు.

డిసిసి బ్యాంకు వద్ద ధర్నా చేస్తున్న సహకార ఉద్యోగులు

ఉద్యోగిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి-పిఠాపురం

సస్పెండ్ చేసిన 104 ఉద్యోగి సిహెచ్.రాంబాబును తక్షణం విధుల్లో తీసుకోవాలని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణంలోని స్థానిక 108, 104 భవ్య హెల్త్ కేర్ సర్వీస్ సంస్థ జిల్లా కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేష బాబ్జి, 104 ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.త్రిమూర్తులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరిన 104 ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంబాబును సస్పెండ్ చేయడం సరి కాదన్నారు. ఉద్యోగులకు చట్టం ప్రకారం ఇవ్వాల్సిన క్యాజువల్ లీవ్‌లు యాజమాన్యం రద్దు చేసిందన్నారు. అంతేకాక గత యాజమాన్యం ఇచ్చిన వేతనాల కన్నా తక్కువగా ఇస్తూ ఉద్యోగులను దోపిడీ చేస్తోందన్నారు. సిబ్బందిని గతంలో కంటే తగ్గించి ఉన్న ఉద్యోగులపైన అధిక భారం పెట్టడం సరికాదన్నారు. సస్పెండ్ చేసిన ఉద్యోగిని తక్షణం విధుల్లోకి తీసుకోవాలని, 104 ఉద్యోగుల సమస్యల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కుంచే చిన్న, అధ్యక్షుడు కరణం విశ్వనాథం, పి.సూర్య చక్రం, వెంకట్రావు, ఇందుమతి, హరిప్రసాద్, స్వర్ణతేజ, ఈశ్వర్, ఇశ్రాయేలు రాజు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న నాయకులు ఉద్యోగులు


షోరూమ్‌లో దుస్తులను పరిశీలిస్తున్న సినీనటి నిధి

ఘనంగా ఆర్ఎస్ బ్రదర్స్ మాల్ ప్రారంభం

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్‌ను సినీనటి నిధి అగర్వాల్ సోమవారం ప్రారంభించారు. షాపింగ్ మాల్‌లో ఉన్న మూడు అంతస్తులను సందర్శించి అక్కడ ఉన్న వివిధ రకాల చీరలు, దుస్తులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై ఆమె ప్రసంగించారు. సరికొత్త షోరూమ్‌ను ప్రారంభించడం ద్వారా ఆర్ఎస్. బ్రదర్స్ మరో మైలురాయిని చేరుకుందన్నారు. సిటీ ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వర రావు ఆర్ఎస్ బ్రదర్స్ షోరూమ్ అధినేతలను అభినందించారు. ఆర్ఎస్ బ్రదర్స్ కంపెనీ ఛైర్మన్ పొట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాము నెలకొల్పే ప్రతి కొత్త షోరూములో పండుగలు, వివాహాది వేడుకలను వినియోగదారుల ముంగిట్లో ఆవిష్కరిస్తాయన్నారు. మేనేజింగ్ డైరెక్టర్స్ సీరం రాజమౌళి, తిరువీధుల ప్రసాదరావు మాట్లాడారు.

ఉపాధి చట్టానికి సవరణలు రద్దు చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణలు రద్దు చేయాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం.దుర్గాప్రసాద్, రైతు కూలీ సంఘం నాయకులు కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడారు. 2005లో వామపక్షాల మద్దతుతో నడిచిన యుపిఎ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు కొంతవరకూ ఉపశమనం కలిగిస్తున్న ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి బిజెపి పాలకులు చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసులు ఈ దేశాన్ని పరిపాలిస్తున్నారని, ఈ చట్టానికి ఉన్న గాంధీ పేరును తొలగించారని, పనిదినాలు పెంచకుండా తగ్గించే కుట్ర చేస్తున్నారని నాయకులు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా రాష్ట్రాలు 40 శాతం భరించాలని పేర్కొనడం దారుణమన్నారు. రాష్ట్ర ఎంపీలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో 200 రోజులు పనులు కల్పించి, రోజు కూలీ 600రూ. ఇవ్వాలని, పట్టణాల్లో కూడా ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.బేబీరాణి, పలివెల వీరబాబు, కెఎస్.శ్రీనివాస్ నీలపాల సూరిబాబు, టేకుముడి ఈశ్వరరావు, కాకినాడ రూరల్ కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు ఎ.భవాని, న్యూడెమోక్రసీ నాయకులు జి.ఆదినారాయణ, ఎం.ఏసుబాబు, జి.బాలరాజు, ఆర్.రాఘువులు, సిపిఎం నాయకులు మేడిశెట్టి రమణ, మలకా రమణ, కె.వీరబాబు, ఎన్.సూర్యనారాయణ, టి.రాజా, సిహెచ్.అజయ్, చంద్రమళ్ల పద్మ, జి.భూలక్ష్మి, కె.సింహాచలం పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వామపక్షాల నాయకులు

మహిళల జీవనోపాధి బలోపేతమే లక్ష్యం

ప్రజాశక్తి-కోటనందూరు

జాతీయ గ్రామీణ జీవన ఉపాధి మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవనోపాధి పెంపొందించాలనే లక్ష్యంతో స్వయం ఉపాధి కల్పనకు డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నామని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ టి.బాబూరావు అన్నారు. సోమవారం తునిలో డ్వాక్రా సంఘాల మహిళలతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి కోసం రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ రుణాలు మంజూరు చేశామని తెలిపారు. డిజిటల్ అజీవికా రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితను పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఎపిఎం వై.సత్తిబాబు సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు ఏర్పాటు చేయొద్దు

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలో సెంటర్ లైటింగ్ విద్యుత్ స్తంభాలకు ఎటువంటి ఫ్లెక్సీలూ ఏర్పాటు చేయరాదని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం స్థానిక మున్సిపల్ ఛాంబర్‌లో ఫ్లెక్సీల యజమానులు, యూనియన్ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలోని ముఖ్య కూడళ్ళు, గుర్రాల సెంటర్, మున్సిపల్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం సర్కిల్ వద్ద బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదన్నారు. ఈ ఆదేశాలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ రాజారావు, ఎఇ పివి.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి.ఆదినారాయణ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : నవీన్

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

జిల్లాలో టిడిపిని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తానని, పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. సోమవారం ప్రత్తిపాడు కార్యాలయంలో ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. జ్యోతుల నవీన్‌ను ఎంఎల్ఎ అభినందించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు జిల్లా అధ్యక్షుడిగా జ్యోతుల నవీన్ ఎంతో కష్టపడి పార్టీకి పని చేశారని తెలిపారు. వెన్నా శివ, సోమరౌతు చంద్రమౌళి, బొద్దిరెడ్డి గోపి, చక్కపల్లి నవీన్, చీకట్ల నాని పాల్గొన్నారు.

మహారాణి సత్రం పాలకవర్గం ప్రమాణం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహారాణి సత్రం నూతన పాలకవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. సత్రం ఇఒ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ ఫణి కుమార్ సత్రం నూతన అధ్యక్షునిగా మట్టే శ్రీనివాసరావుతో ప్రమాణ స్వీకారం చేయించారు. మండలి సభ్యులుగా తమ్మన సత్యనారాయణ, కొమ్మన వీర వెంకట రమణి, వక్కలంక కళ్యాణి, మేడిశెట్టి వెంకటేష్, చొక్కాకుల గని లక్ష్మి, వజ్రపు సువర్ణ, దాసరి శ్రీను, గుండేపల్లి సుధాకర్, నున్న భాస్కరరావు, దాకమూరి సుబ్బలక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ, జ్యోతుల నవీన్, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు, బిక్కిన విశ్వేశ్వరరావు, రాజా సూరిబాబురాజు, మట్టే సత్య ప్రసాద్, మట్టే శ్రీనివాస్, ఆదిశంకర్ పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న పాలకవర్గం మండలి

బుజ్జిరెడ్డి గారూ.. ఇవిగో సమస్యలు..

ప్రజాశక్తి-రౌతులపూడి

శంఖవరం, రౌతులపూడి ఏజెన్సీ గ్రామాల్లో ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారు. ఈ నేపథ్యంలో ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ సోలా బుజ్జిరెడ్డి ఈ ప్రాంతంలో పర్యటించనుడడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ప్రాంతంలో సమస్యలపై దృష్టి సారించాలని స్థానికులు ఆయనను కోరుతున్నారు. ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల్లో ఉన్న ఉప ప్రణాళికా ప్రాంతంలో పెదమల్లాపురం కేంద్రంగా ప్రత్యేక మండలం ఏర్పాటు చేయాలని, అక్కడ ఐటిడిఎ ఏర్పాటు చేయాలని గిరిజనులు కోరుతున్నారు. ఎస్‌టి విద్యార్థులకు కుల ధ్రువీకరణ పత్రాలు సకాలంలో మంజూరు చేయకడం లేదని, 50 ఏళ్లుగా పోడు వ్యవసాయం చేస్తున్నా పూర్తిస్థాయిలో పట్టాలివ్వాలేదని, రహదారులు సక్రమంగా లేవని, బస్సు సౌకర్యం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 133వ జయంతి సందర్భంగా జిల్లావ్యాప్తంగా పాఠశాలల్లో గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల వేడుకలు ఘనంగా నిర్వహించినట్టు అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు తెలిపారు డాక్టర్ ఆకెళ్ళ శ్రీరామమూర్తి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు, శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదిత్య డిగ్రీ కళాశాల భీమవరం ప్రిన్సిపల్ ఎ.అనురాధ, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, డీన్ సంతోష్ భాష్యం, యు.మల్లికార్జునరావు, పాల్గొన్నారు.

శంఖవరం అన్నవరం సత్యదేవ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ జి.వెంకట్ రామానుజన్ భారత గణిత శాస్త్రానికి చేసిన సేవలను కొనియాడారు. గణిత శాస్త్ర అధ్యాపకుడు కొండబాబు పాల్గొన్నారు. కత్తిపూడి మాధురి విద్యాలయంలో వేడుకలు నిర్వహించారు ఛైర్మన్ కడారి తమ్మయ్య బాబు సీతాదేవి దంపతుల ఆధ్వర్యంలో రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలను ప్రారంభించారు. ప్రిన్సిపల్ ఆదినారాయణ పాల్గొన్నారు

గండేపల్లి మురారిలోని శ్రీహిమజ శ్రీవాణి పాఠశాలలో కరస్పాండెంట్ తొండపు కుబేర్ చక్రవర్తి ఆధ్వర్యంలో గణిత దినోత్సవం నిర్వహించారు.

రౌతులపూడి స్థానిక జెడ్‌పి హైస్కూల్, సెయింట్ థామస్ స్కూల్, శ్రీహర్ష పాఠశాల్లో రామానుజన్ జయంతి ఘనంగా నిర్వహించారు, హెచ్‌ఎం కోళ్ల రాంబాబు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు

కరప గురజానాపల్లి హైస్కూల్లో హెచ్‌ఎం ఎ.సాయి మోహన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. స్టాఫ్ సెక్రటరీ ఐ.ప్రసాదరావు, వేణుగోపాల్, పి.శ్రీనివాస్ పాల్గొన్నారు. కరెస్పాండెంట్స్ పి.సత్యమోహనరెడ్డి, వి.సత్యానందరెడ్డి, హెచ్‌ఎం అనిల్ రవీంద్ర పాల్గొన్నారు.

సామర్లకోట ప్రతిభ విద్యానికేతన్‌లో సై పై సింఫనీ పేరిట ప్రాజెక్టులను ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎస్‌వివిజి.ప్రకాష్ మాట్లాడారు. పాఠశాల డైరెక్టర్ సుధారాణి ప్రకాష్, ప్రిన్సిపల్ టి.సునీత, వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీగౌరి పాల్గొన్నారు. ఎంఇఒ-2 పి.పుల్లయ్య, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయిరామ కృష్ణ స్థానిక పిఎంశ్రీ మున్సిపల్ హైస్కూల్లో దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎస్‌ఎంసి ఛైర్మన్ అక్కిన చక్రధర్, బిఆర్ఎస్.శివకుమార్, టిఎస్.పద్మావతి, పి.నిర్మల, సయ్యదున్నిసా బేగం పాల్గొన్నారు

తాళ్లరేవు పత్తిగొంది హైస్కూల్లో హెచ్‌ఎం టి.శ్రీనివాస్ రామానుజన్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఉపాధ్యాయులు జె.పద్మజ, పి.వరలక్ష్మి, పి.త్రినాథ్, పి.శ్రీనివాసరావు, ఎన్.ఉమా శంకర్, కె.వంశీకృష్ణ పాల్గొన్నారు.

పెద్దాపురం స్థానిక శ్రీప్రకాష్ సినర్జీ స్కూల్లో రామానుజన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రొఫెసర్ సంతానం మాట్లాడారు. సీనియర్ ప్రిన్సిపల్ ఎంవివిఎస్.మూర్తి, అకడమిక్ కో ఆర్డినేటర్ ప్రశాంతి, ఉషా చైతన్య పాల్గొన్నారు.

గండేపల్లి సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేశారని కళాశాల ఛైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవి.హరనాథ్ బాబు, ఎం.సతీష్, కె.సత్యనారాయణ, జి.నరేష్ పాల్గొన్నారు.


శంఖవరంలో మాధురి విద్యాలయంలో జాతీయ గణిత దినోత్సవం

సామర్లకోటలో ప్రాజెక్టులను పరిశీలిస్తున్న కరస్పాండెంట్ ప్రకాష్

స్మార్ట్ సిటీలో ఛైర్మన్ ఛాంబర్ ప్రారంభం

ప్రజాశక్తి-కాకినాడ

నియోజకవర్గ అభివృద్ధిపై ఏర్పాటు చేసిన విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ స్మార్ట్ సిటీ కార్యాలయంలో ఛైర్మన్ ఛాంబర్‌ను ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను సమర్థవంతంగా గుర్తించి, వేగవంతమైన పరిష్కారానికి విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేయడమే లక్ష్యంగా ఈ యూనిట్ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వివి.సత్యనారాయణ, అదనపు కమిషనర్ కెటి.సుధాకర్, ఎస్ఇ పి.వెంకట్రావు, డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, డిసిపి కృష్ణారావు, టిపిఆర్ఒ శైలజ పాల్గొన్నారు.

కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంఎల్ఎ కొండబాబు

ప్రగతిలో రెండు రోజుల వర్క్ షాప్

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెంలోని ప్రగతి ఇంజినీరింగ్ బి.టెక్ విద్యార్థులకు రెండు రోజులపాటు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నామని కళాశాల ఛైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలలో ఇటువంటి నూతన టెక్నాలజీల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా వారిని భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే మంచి ఇంజనీర్లుగా తయారు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మేనేజ్మెంట్ ఎంవి.హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్, డేటా సైన్స్ విభాగాధిపతి ఎంవి.రాజేష్, కె.సత్యనారాయణ, జి.నరేష్, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్స్ పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న కళాశాల సిబ్బంది

ఎంఎల్‌సి కారును ఢీకొన్న బైక్

ప్రజాశక్తి - మామిడికుదురు

స్థానిక జాతీయ రహదారిలో మామిడికుదురు క్రాసింగ్ వద్ద సోమవారం ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్ ప్రయాణిస్తున్న కారును ద్విచక్రవాహనదారుడు ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడు గాయాలపాలయ్యాడు. కారులో ఉన్న ఎంఎల్‌సి రాజశేఖర్ 108కి ఫోన్ చేసి అతనని ఒక ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానాకి సంబంధించి ఎటువంటి ఫిర్యాదు రాలేదని నగరం ఎస్ఐ చైతన్యకుమార్ తెలిపారు.

ట్రాఫిక్ నియమాలపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక మమత స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులు సోమవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్కూల్ నుంచి ఉప్పాడ బస్టాండ్ వరకూ సాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పట్టణ ఎస్ఐ మణికుమార్, ఎఎస్ఐ లోకేష్ హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. బైకులు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, ప్రమాదాలను నివారించేందుకు నిబంధనలు పాటిస్తూ సురక్షితమైన ప్రయాణాలు సాగించాలన్నారు. స్కూల్ కరస్పాండెంట్ కట్టా నాగేశ్వరరావు కార్యక్రమానికి సహకరించిన పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

బాధితులను పరామర్శిస్తున్న వంగా గీత

మత్స్యకారులకు ఫుడ్ పాయిజన్

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

ప్పాడ గ్రామానికి చెందిన మత్స్యకార యువకులకు ఫుడ్ పాయిజన్ అవ్వడంతో పిఠాపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం 8 మంది యువకులు లోడింగ్ ప్యాకింగ్ పని కోసం ఆదివారం భైరవపాలెం వెళ్లారు. భోజన సమయంలో తాళ్లరేవులో ఒక హోటల్లో బిర్యాని తిని ఉప్పాడకు చేరుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి విరోచనాలు, వాంతులు కావడంతో కుటుంబ సభ్యులు పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. వైసిపి పిఠాపురం ఇన్‌ఛార్జి వంగా గీత, నాయకులు ఆనాల సుదర్శన్ బాధితులను పరామర్శించారు.

కరాటేలో శ్రీలక్ష్మీ మణికి బంగారు పతకం

ప్రజాశక్తి-పెద్దాపురం

స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ పదో తరగతి విద్యార్థిని గుర్రాల శ్రీలక్ష్మీమణి కరాటే పోటీల్లో బంగారు పతకం, కాంస్య పతకం సాధించిందని హెచ్‌ఎం టి.రమేష్ తెలిపారు. ఈ నెల 21న సామర్లకోటలో జరిగిన ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో శ్రీలక్ష్మీమణి ఈ పతకాలు సాధించిందన్నారు. ఆమెను ఉప విద్యాశాఖాధికారి ఈరంకి ప్రభాకర్ శర్మ, ఎంఇఒ చౌదరి, హెచ్‌ఎం టి.రమేష్, ఉపాధ్యాయులు కెవివిఎన్ఎస్.ప్రసాద్, జి.వెంకట్రావు, ఎం.శివ ప్రసాద్, ఎం.విజయ అభినందించారు.

అక్రమ వ్యాపారాలపై చర్యలు

ప్రజాశక్తి-కాకినాడ

రహదారులు, డ్రైనేజీలను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎంవివి.సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని సినిమా రోడ్లలో మంత్రి ప్రగడ వారి సత్రం వద్ద డ్రైనేజీపై అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారాలను ఆయన పరిశీలించారు. డ్రైనేజీలను ఆక్రమించి వ్యాపారాలు చేయడం తగదని, కేటాయించిన షాపులలోనే వ్యాపారాలు నిర్వహించాలని సూచించారు. అక్కడ ఆక్రమణలను వెంటనే తొలగింపజేశారు. ఆయన వెంట అదనపు కమిషనర్ కెటి.సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, ఇఇ ఆదినారాయణ, రాంబాబు పాల్గొన్నారు.

75 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

అన్ని రకాల పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని జాతీయ సామాజిక న్యాయ పోరాట సమితి డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక మున్సిపల్ పార్కులో సంస్థ జిల్లా అధ్యక్షుడు సంకు దావీద్ రాజు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డి కామరాజు మాట్లాడారు. పరిశ్రమల్లో ప్రమాదాలు నివారణకు రక్షణ వ్యవస్థను పగడ్బందీగా అమలు చేయాలన్నారు. గిగ్ వర్కర్స్, ప్లాట్ ఫామ్ వర్కర్స్, రీజనల్ వర్కర్స్, అన్ని పరిశ్రమలలో పని చేసే కార్మికులకు రిటైర్మెంట్ అనంతరం నెలకు రూ.10 వేలు పింఛను ఇవ్వాలన్నారు. వేమగిరి ప్రసన్నకుమార్, మారెడ్డి నాగేశ్వరరావు, భావిశెట్టి శ్రీనివాసరావు, లంక నూకరాజు, టి.సుబ్బారావు, రుద్రయ్య పాల్గొన్నారు.

ఘనంగా జగన్ పుట్టినరోజు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని వెల్ల గ్రామంలో మాజీ సిఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పిల్లి సూర్యప్రకాష్ పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిని తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - ఐ.పోలవరం

మండలంలోని మురమళ్ళ టిడిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదలైన చెక్కులను లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సిఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యానాం వార్తలు

గణిత నమూనాలను పరిశీలిస్తున్న హెచ్‌ఎం ప్రసాదరావు

రీజెన్సీలో ఘనంగా మ్యాథ్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - యానాం

గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ 138వ జయంతి పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా స్థానిక మెట్టకూరు రీజెన్సీ పబ్లిక్ హైస్కూల్లో హెచ్‌ఎం టివిఎస్ఎస్‌వి.ప్రసాదరావు ఆధ్వర్యంలో విద్యార్థులతో మ్యాథ్స్ ఎగ్జిబిషన్ సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటుచేసిన వివిధ రకాల గణిత నమూనాలను హెచ్‌ఎం, గణిత ఉపాధ్యాయులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చెక్కల వీర భద్రరావు, వి.నాగేంద్ర కుమార్, బి.నూకిరెడ్డి, ప్రభాకర రావు, భాస్కరమని, సాయి సంతోషి, రాజేశ్వరి పాల్గొన్నారు.

ప్రధాన రహదారుల్లో తిరుగుతున్న పశువులు

రోడ్లపై పశువులను వదిలితే చర్యలు

ప్రజాశక్తి - యానాం

యానాం పట్టణ పరిధిలో రోడ్ల మీదకు పశువులను వదిలితే చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు హెచ్చరించారు. ప్రధాన రహదారుల్లో పశువులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని, రోడ్ల మధ్యలో పడుకుంటూ విద్యార్థులకు సామాన్య ప్రజలకు వాహనదారుల రాకపోకలకు ప్రమాదకరంగా మారిందన్నారు. పశువుల యజమానులు రోడ్లమీదకు వదలకూడదని సూచించారు.

కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - యానాం

మై భారత్ ఆధ్వర్యంలో యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఫ్యూచర్ యంగ్ లీడర్స్ బూట్ క్యాంప్‌ను స్థానిక ఎస్ఆర్‌కె ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్ఎఒ అంకిత్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి తిర్రి గోపి మాట్లాడుతూ యువతకు నాయకత్వ లక్షణాలను, క్యారియర్ గైడెన్స్, డిజిటల్ లిటరసీ, ఫైనాన్షియల్ లిటరసీ, ప్రభుత్వ పథకాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. శిక్షణలు ఈ నెల 24 వరకు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరుగు భాస్కర్ రెడ్డి, డాక్టర్ జె.చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ రీజనల్ కోఆర్డినేటర్ చింతపల్లి కృష్ణ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పాఠశాలకు కిట్ల అందజేత

ప్రజాశక్తి - యానాం

ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల విద్యార్థులకు ఎంసికెఎస్ ట్రస్ట్ ఫౌండ్ సహకారంతో సంస్థ ప్రతినిధులు ఎ.లలిత, వి.గిరిజకుమారి, సిహెచ్ జయలక్ష్మి, చింతా నాగేశ్వరరావు విద్యార్థులకు రెండు జతల యూనిఫారమ్స్, న్యూట్రిషన్ కిట్స్, ఆట వస్తువులు సోమవారం అందజేశారు. అనంతరం ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ ఎస్‌విఎస్ఎన్.రెడ్డి ట్రస్ట్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీనివాస్, విజయ దుర్గ, ఎం.సుశీల, కె.మహేశ్వరి, డి.వీరవేణి, ఎం.దుర్గ, తాతారావు పాల్గొన్నారు.

విజయశేఖర్‌కు అకడమిక్ పురస్కారం

ప్రజాశక్తి - యానాం

రీజెన్సీ జూనియర్ కళాశాల కామర్స్ అధ్యాపకుడు విజయశేఖర్‌కు చెన్నైలోని ఎస్ఆర్ఎం ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అకడమిక్ పురస్కారాన్ని అందజేసి సత్కరించినట్లు ప్రిన్సిపల్ మార్తాండ ప్రసాద్ తెలిపారు. వివిధ రకాల సముద్ర ఉత్పత్తుల అంశాల ఎగుమతిలో ఎదురవుతున్న సమస్యలపై విజయశేఖర్ సమర్పించిన పరిశోధనపత్రానికి ఈ పురస్కారాన్ని అందజేశారన్నారు. ఈ పురస్కారం ద్వారా రీజెన్సీ జూనియర్ కాలేజ్‌కు మంచి గుర్తింపు లభించిందని ప్రిన్సిపల్ అన్నారు. తోటి అధ్యాకపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

రేషన్ కార్డుకు రూ.3 వేలు మంజూరు

ప్రజాశక్తి - యానాం

మొంథా తుపాను కారణంగా నష్టపోయిన యానాం ప్రజలకు పుదుచ్చేరి ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డుకు రూ.3 వేలు మంజూరు చేసింది. ఈ మేరకు సోమవారం లెఫ్టినెంట్ గవర్నర్ కె.కైలాష్ నాధన్ ఆమోదం తెలిపారు. త్వరలో ఆ సోమ్మును మొత్తం 15,483 రేషన్ కార్డుదారులకు రూ.3 వేల చొప్పున బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నారు.

మురముళ్ల విద్యార్థినికి ద్వితీయ స్థానం

ప్రజాశక్తి - ఐ.పోలవరం

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సోమవారం అమలాపురం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో మురముళ్ల సాయి హైస్కూల్ విద్యార్థిని యు.అమృతవర్షిణి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థిని ఆర్‌డిఒ కొత్త మాధవి చేతుల మీదుగా బహుమతిని అందుకోవడం అభినందనీయమని కరస్పాండెంట్ కెఆర్.పెన్మెత్స వాసురాజు అన్నారు. ఈ సందర్భంగా ఆమెను ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఘనంగా ఘంటసాల జయంతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామ భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఘంటసాల ఆరాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు చెరుకు మాధవరావు ఆధ్వర్యంలో ఘంటసాల జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, భజన గురువు కటారి సత్యనారాయణ, ద్రాక్షారామ నాటక పరిషత్ అధ్యక్షుడు, హసన్ బాధ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు జ్యోతి ప్రజ్వలన గావించారు. ద్రాక్షరామకు చెందిన జయంతి సరోజ త్యాగరాజ కీర్తనలు, పురందరదాసు కీర్తనలు, అన్నమయ్య కీర్తనలు, భక్త రామదాసు కీర్తనలు ఆలపించి అలరించారు.

రెవెన్యూ కార్యాలయాన్ని కొనసాగించాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని రామచంద్రపురంలో కొనసాగించాలని అఖిలపక్షం కోరింది. ఈ మేరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో కలెక్టర్ మహేష్‌కుమార్‌ను కలిసి వినతిపత్రాన్ని సోమవారం కలెక్టరేట్‌లో అందజేసింది. ఈ కార్యక్ర మంలో వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పిల్లి సూర్యప్రకాష్, నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు యర్రంశెట్టి రామరాజు, రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉండవల్లి గోపాల్‌రావు, స్వచ్ఛ భారత్ కన్వీనర్ సలాది సతీష్‌నాయుడు, ఎంపిపి అంబటి భవాని, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణకు కృషి చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా ప్రాజెక్టు కో ఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు, ప్యానల్ లీగల్ అడ్వకేట్ సద్గురు దుర్గారావు, క్రాప్ సంస్థ కో ఆర్డినేటర్ బి.కుమారి పిలుపు ఇచ్చారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, మండల న్యాయ సేవాధికార సంస్థ, చైల్డ్ హెల్ప్ లైన్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్‌బి.కొత్తూరు జెడ్‌పి హైస్కూల్లో హెచ్‌ఎం ఎం.సత్యవాణి అధ్యక్షతన నిర్వహించిన బాల్య వివాహ ముక్తి భారత్ సమావేశంలో వారు ప్రసంగించారు. బాల్య వివాహం వల్ల అనర్థాలు, నష్టాలు, ఆరోగ్య సమస్యలు వివరించారు. పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. అనంతరం అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ నూతలపాటి అప్పలకొండ, కెవివి.లక్ష్మి పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ చినరాజప్పను కలిసిన నవీన్

ప్రజాశక్తి - సామర్లకోట

రెండోసారి టిడిపి జిల్లా అధ్యక్షునిగా నియమితులైన జ్యోతుల నవీన్ సోమవారం పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్పను అచ్చంపేట ఎంఎల్‌ఎ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ అభివృద్ధికి సహకారం అందించాలని ఎంఎలఎను నవీన్ కోరారు. జిల్లా అధ్యక్షుడు నవీన్‌ను ఎంఎల్‌ఎ అభినందించారు. టిడిపి జిల్లా కార్యదర్శి వెంకీ శ్రీనివాస బాబా, తోటకూర శ్రీనివాస్, గుమ్మళ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌లో 130 అర్జీలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో 130 దరఖాస్తులు అందినట్లు ఎంపిడిఒ హెచ్.భానోజీరావు తెలిపారు. ఇళ్ల స్థలాలు, పింఛన్లు, విద్యుత్, రేషన్‌కార్డులు, తదితరల సమస్యలపై అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి.శ్రీనివాస్, హౌసింగ్ ఎఇ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

29 నుంచి ప్రయాణాల పునరుద్ధరణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

గత ఐదు నెలలుగా గోదావరిలో నిలిచిపోయిన పడవ ప్రయాణాలు ఈ నెల 29 నుంచి ప్రారంభం అవుతాయని కాంట్రాక్టర్ రేవు శ్రీను తెలిపారు. ఆగస్టు నెలలో సంభవించిన వరదలతో కోటిపల్లి రేవులో పంటూ, పడవ ప్రయాణాలు నిలిచిపోయాయి. దీంతో నియోజకవర్గం నుంచి అమలాపురం వెళ్లేందుకు ప్రజలు పలు ఇబ్బందులకు గురయ్యారు. రామచంద్రపురం నుంచి అమలాపురం వెళ్లేందుకు కోటిపల్లి రేవు మీదుగా కేవలం 20 కిలోమీటర్లు ప్రయాణిస్తే సరిపోతుంది. రేవు మూసివేసినప్పటి నుంచి సుమారు 55 కిలోమీటర్లు ప్రయాణించవలసిన పరిస్థితి ఏర్పడింది. వరదల కారణంగా కోటిపల్లి రేవు నుంచి ముక్తేశ్వరం మధ్యలోని ముత్యాలమ్మ వారిధి పూర్తిగా కొట్టుకుపోయింది. దానిని పునరుద్ధరించేందుకు సుమారు రూ.70 లక్షల ఖర్చు అవుతుందని అంచనా వేశారు. దీంతో కాంట్రాక్టర్ రేవు శ్రీను నెలకు అద్దె ప్రాతిపదికన మండల పరిషత్‌కు ప్రతినెల అద్ది చెల్లించి రేవు నిర్వహణకు ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో ఆయన యుద్ధ ప్రాతిపదికన వారధి నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నారు. పనులన్నీ ఈనెల 25, 26 తేదీల్లో పూర్తవుతాయని 29 నుంచి ప్రయాణాలు పునరుద్ధరిస్తామని తెలిపారు.

ఆదిత్యలో అటల్ ఫ్యాకల్టీ ప్రోగ్రాం

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో 6 రోజుల పాటు అటల్ ఫాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం సోమవారం నుంచి ప్రారంభం అయ్యింది. ఈ ప్రోగ్రాముకు విదేశీ విశ్వవిద్యాలయాల నుంచి, దేశంలోని ఐఐటిలు, ఎన్ఐటిలు, ప్రముఖ భారతీయ సంస్థలు, పరిశ్రమల నుంచి నిపుణులు పాల్గొంటారని యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. మొదటి రోజు రిసోర్స్ పర్సన్స్ సన్ వే యూనివర్సిటీ మలేసియా నుంచి డాక్టర్ సైదుర్ రెహమాన్, ఐఐటి మద్రాస్ నుంచి ప్రొఫెసర్ పివి.మణివణ్ణన్, పలు అంశాలపై ప్రసంగించారు.

సోమరాజు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

ఏలేశ్వరానికి చెందిన విశ్రాంత హెచ్‌ఎం పెన్షనర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఉద్దగిరి సోమరాజు మాస్టారు ఇటీవల కాలంలో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ సోమవారం పరామర్శించారు. సోమరాజు మాస్టారు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లంపకలోవ సొసైటీ చైర్మన్ వరుపుల రామకృష్ణ, టిడిపి కౌన్సిలర్ బొదిరెడ్డి గోపి పాల్గొన్నారు.

భీమేశ్వరాలయంలో ఎస్‌పి పూజలు

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక భీమేశ్వరాలయంలో సోమవారం ఎస్‌పి బిందు మాధవ్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత వారు స్వామివారిని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం నంది మండపంలో ఆలయ అభిషేక పండిట్ అలక్కి, రాజగోపాల శర్మ, అర్చకులు సన్నిధి రాజు వెంకన్న ఆధ్వర్యంలో ఆలయ అధికారుల బృందం వేదాశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎ.కృష్ణ భగవాన్, పోలీస్ సిబ్బంది ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పూలే విగ్రహం ఏర్పాటుకు కమిటీ

ప్రజాశక్తి - మామిడికుదురు

ముమ్మిడివరంలో జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుకు కమిటీ ఏర్పాటు అయింది. సోమవారం బిసి కమ్యూనిటీ హాల్‌లో మూల్ నివాస్ సంఘ ప్రతినిధి నయనాల కృష్ణారావు పర్యవేక్షణలో జరిగిన సమావేశంలో విగ్రహం ఏర్పాటుకు కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా వెంకటేశ్వరరావు, గౌరవాధ్యక్షునిగా మొల్లేటి శ్రీనివాస్, కన్వీనర్‌గా నైనాల రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా పెదసింగ్ లక్ష్మీనరసింహస్వామి, జాలెం సుబ్బారావు, మానేపల్లి రామకృష్ణారావు, పడవల మహేష్, ప్రధాన కార్యదర్శిగా నూటుకుర్తి సత్యనారాయణ, కార్యదర్శులుగా నల్లి శ్రీనివాస్, కోటిపల్లి సాయిబాబు, మామిడిశెట్టి శివరామ ప్రసాద్, ప్రచార కార్యదర్శిగా చిట్టూరి గణేశ్వరరావు, ట్రజరర్ గా గుబ్బల శారద నియమితులయ్యారు.

రహదారిపై ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-కోటనందూరు

కోటనందూరు నుంచి తుని ప్రధాన రహదారిని అనుకుని ఉన్న ఆర్ అండ్ బి, ఇరిగేషన్ చెందిన స్థలాలు ఆక్రమణకు గురయ్యాయని అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు సోమవారం ఇన్‌ఛార్జి తహశీల్దారు పివివి సత్యనారాయణ, ఎస్ఐ టి.రామకృష్ణ, విఆర్ఒల సమక్షంలో సమక్షంలో ఆక్రమణలను తొలగించారు. ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

విద్యుత్ ఉద్యోగుల అధ్యక్షునిగా నాగరాజు

ప్రజాశక్తి- తాళ్లరేవు

తాళ్ళరేవు ఎలక్ట్రికల్ జూనియర్ ఇంజనీర్ కడలి నాగరాజు ఎపి విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. స్థానిక విద్యుత్ ఉద్యోగులు సోమవారం ఆయనకు అభినందనలు తెలిపారు. నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అందరితో ఐక్యంగా కృషి చేస్తానన్నారు.

విద్యార్థులకు బహుమతి

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక రాజీవ్ గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో బహుమతి సాధించారని పాఠశాల హెచ్‌ఎం సలెనా సపర్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పర్యాటక అభివృద్ధి అంశంపై జిల్లా స్థాయి ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారన్నారు. డిఇఒ రమేష్ ద్వారా షీల్డ్, సర్టిఫికెట్, రూ.3,000 నగదు బహుమతిని అందుకున్నట్టు తెలిపారు.

ఇద్దరు బాలికల దత్తత

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని ఉట్రుమిల్లి గ్రామంలో ఇటీవల జరిగిన ప్రమాదంలో తండ్రిని కోల్పోయిన పితాని ధనుశ్రీ, భార్గవిసుధలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దత్తత తీసుకున్నారు. ఇద్దరు ఆడ పిల్లలకు తక్షణం రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఇద్దరినీ దత్తత తీసుకొని వారికి అండగా ఉంటానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. తండ్రి పెద్ద కార్యానికి సహకరిస్తానని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. మంత్రి సుభాష్ మానవత్వానికి ఆ కుటుంబం ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

నిధుల మంజూరుపై హర్షం

ప్రజాశక్తి - ఆలమూరు

మండల అభివృద్ధికి నిధులు మంజూరు పట్ల టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు మాట్లాడారు. ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు కృషి ఫలితంగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. కొత్తూరు సెంటర్ నుంచి సంధిపూడి వరకు ఆర్ అండ్ బి రహదారి నిర్మాణానికి రూ.37 లక్షలు, ఆలమూరులో మూడు కల్వర్టుల నిర్మాణానికి రూ.23 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిచి ఆయా పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. వంటిపల్లి సతీష్, వెంకటరత్నం పాల్గొన్నారు.

ప్రింటర్, టీ షర్టుల బహూకరణ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

వల్లూరు ఆదర్శ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థి గాదంశెట్టి జీవనసంధ్య కెఆర్‌పి సంస్థ తరపున రూ.35 వేలు విలువ చేసే కలర్ ప్రింటర్, టి షర్టులు బహూకరించారు. పాఠశాల హెచ్‌ఎం చిట్టూరి వెంకటశ్రీధర్‌కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం శ్రీధర్ ఆమెకు అభినందనలు తలెఇపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఖండవిల్లి విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు, కెఆర్‌పి సంస్థ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వికలాంగునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

అనారోగ్యం, అంగవైకల్యంతో బాధపడు తున్న తోట వెంకటేష్‌కు మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. సోమ వారం అన్నయ్య పేటలో జరిగిన కార్యక్రమానికి హాజరైన మంత్రి సుభాష్‌ను కలిసి ఆర్థిక సాయం అందించాలని వికలాంగుడు కోరాడు. దీంతో ఆయన స్పందించి రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందించడంతోపాటు, వికలాంగ పింఛన్ ఇచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు.

గ్యాస్ స్టవ్, బండ పంపిణీ

ప్రజాశక్తి - ఆలమూరు

పిఎం ఉజ్వల యోజన పథకంలో లబ్ధిదారులకు గ్యాస్ స్టవ్, సిలిండర్, ఇతర పరికరాలను సోమవారం అందజేశారు. టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్ర మంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఈదల రాంబాబు, సొసైటీ అధ్యక్షులు వంటిపల్లి సతీష్, టిడిపి నాయకులు కాలా సాయిబాబా, ఎఎంసి వైస్ ప్రెసిడెంట్ కేత రాంబాబు, సొసైటీ డైరెక్టర్ రామానుజుల కళ్యాణ్ సూర్య ప్రకాష్, హాస్పిటల్ కమిటీ డైరెక్టర్ చీపురుపల్లి గణేష్, బూత్ కన్వీనర్ నెల్లిచిన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎను కలిసిన పల్లంరాజు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన గందం పల్లంరాజు సోమవారం ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంఎల్‌ఎ క్యాంప్ కార్యాలయంలో ఆయనకు పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ చిక్కాల గణేష్, తాడి నరసింహరావు, దొరబాబు, కొమ్ముల సురేష్, ఇందుగుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పివి.రావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

ఐ.పోలవరం మాలమహానాడు వ్యవస్థాపకులు పివి.రావుకు పలువురు ఘనంగా నివాళులర్పించారు. సోమవారం మండలంలోని పాతఇంజరం పంచాయితీ పరిధిలోని ఎదుర్లంక వారధి వద్ద పివి.రావు 20వ వర్ధంతిని రేవు శ్రీను ఆధ్వర్యంలో జరిగింది. తొలుత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి, పివి.రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి కాశి పరివాజ్‌కుమార్, దుక్కిపాటి సత్యనారాయణ, మచ్చా నాగబాబు, మట్టా గగన వీరుడు, వడ్డి గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

NOTICE

Under the instructions of my client i.e., The Branch Manager, **TATA Capital Limited,** 1st Floor, Sri Deepthi Towers, Main Road, Kakinada - 533001, I hereby issue to the following notice to the public in General.

1. **One Nakireddy Jiyyana,** S/o. Nakireddy (Late) Surya Rao, Resident of J.Kothuru Village, Jaggampeta Mandal approached my client for availing loan on his properties covered by his Registered Settlement Deed Dt:23-06-2025 Vide Doc No.3368/2025 in the office of SRO Jaggampeta.
2. My client verified the documents and is willing to sanction loan to Nakireddy Jiyyana on his property covered by the above deed.
3. If anybody got any attachments, injunctions or objects for sanction of loan on the property covered under the above Registered Settlement Deed to Nakireddy Jiyyana, they may raise their objections and inform either to my client or the below mentioned address in writing within seven days from the date of this notice, failing which my client will treat the property as free hold and proceed further for sanction the loan.

VAKKALANKA SATYANARAYANA MURTY
Advocate, D.No.7-9-29, Sambamurthy Street, Ramaraopeta, KAKINADA. Cell: 9849012112

పేరు మార్పు

పెద్దాపురం 1వ వార్డు గుడివాడ నివాసి అడబాల వీరబాబు తెలియజేయునది ఏమనగా నేను పెద్దాపురం మండల కాండ్రకోట నివాసి పళ్ళ కృష్ణాజి (లేటు), పళ్ళ వరలక్ష్మిల కుమారుడు చినబాబును ది.17-12-2025న దత్తత చేసుకొన్నాను. నేను దత్తత చేసుకున్న కుమారుడి పేరు పళ్ళ చినబాబు అని ఆధార్ కార్డులో నమోదయి వున్నది. ఈ పేరును **అడబాల శరణ్ శివ కార్తిక్** గా గమనించ వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అడబాల వీరబాబు
తండ్రి పద్మరాజు (లేటు) డోర్‌నెం.22-2-43,
రామాలయం వీధి పెద్దాపురం మండలం
గుడివాడ, సెల్.9701841418

IN THE COURT OF THE III Addl. DISTRICT JUDGE, KAKINADA
E.P.No.22/2021 in O.S.No.452/2015

Between:-
Vatsavayi Venkatapathi Raju ...**DHr/Plaintiff**
and
Bhupathiraju Venkata Satyana rayana Raju and Others ...**JDRs/Defendants**
JDR3. Bhupathiraju Siva Venkata Suryanarayana Raju, S/o.(late)Subba Raju, aged 50 years, Namavanipalem, Pallipalem Post, Kajuluru(M)
JDR4. Bhupathiraju Ramachandra Raju S/o.(late) Subba Raju, aged 48years, Namavanipalem, Pallipalem Post, Kajuluru(M)

పై నెంబరు అమలు గ్రంధములో 3వ మరియు 4వ JDR లు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు సేల్ నోటీసులు పంపినన మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారుమీ హాజరు నిమిత్తం **ది.31-12-2025 సం॥రం** తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **గం॥10.30 ని॥లకు** పై శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపు కోవలెను. లేనియెడల పై అమలు గ్రంధము మీ పరోక్షమున తీర్మానించబడునని యిందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)
N.V.HAYAGRIVA RAO
Advocate, Kakinada
Cell.9849599091

IN THE COURT OF THE Vth ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
O.S.No.1084/2023

Between:-
Karri Veerababu and Others ...**Plaintiffs**
and
Karri Anjaneyulu and Others ...**Defendants**
To.Defendants:-
D7. Ratcha Prasanth S/o Posayya, aged 14years, Student,D.No.47-1-5/B, Kondababu Colony, Boat yard, Yetimoga, Kakinada.
D8. Ratcha August S/o.Posayya, Hindu 12years, Student, D.No.47-1-5/B, Kondababu Colony, Boat yard, Yetimoga, Kakinada.
D9. Ratcha John D/o. Posayya, Hindu, aged 11years, Student, D.No.47-1-5/B, Kondababu Colony, Boat yard, Yetimoga, Kakinada.

పై నెంబరు దావాలో7 to 9 ప్రతివాద్లు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.07-01-2026 సం॥రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)
బోయనపల్లి రాధాకృష్ణ
ఎ.అనిల్ కుమార్ రాజా
అడ్వకేట్స్, డోర్‌నెం.6-1-9, జవహార్ వీధి
కాకినాడ, సెల్. 9440323951

Notice Under Order 21 Rule 54 C.P.C
IN THE COURT OF THE Vth ADDL.JUNIOR CIVIL JUDGE,KAKINADA
E.P.No.214/2025,O.S.No.264/2023

Between:-
Nallamilli Srinivasa Reddy ...**Decree Holder**
And
Badugu Srinivasa Revanth ...**Judgement Debtor**
To.
Badugu Srinivasa Revanth, S/o.Badugu Suryanarayana, 27 years, R/o.D.No.7-70, Near Ambedkar Statue, Pratap Nagar, Seetharamapuram(V), H/o.Koringa, Tallarevu Mandal, Kakinada District.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనరు/ డి.హెచ్.ఆర్. ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ రెస్పాండెంట్ /JDR అయిన మీరు నోటీసులు అందుకోకుండా కాలయాపన చేయుచూ త్రిప్పి పంపించి వేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం యీ ప్రకటన పూర్వకముగా తెలియజేయునది ఏమనగా మీరు **ది.5-1-2026వ సం॥రం॥** తేది ఉదయం **గం.10.30ని॥లకు** పై కోర్టువారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల సదరు పిటిషను మీ పరోక్షమందు తీర్మానించెదరని యిందు మూలముగా తెలియజేయడమైనది.

ఐ.రామకృష్ణ
కె.మాసరరావు,
అడ్వకేట్స్, కాకినాడ
సెల్.9848478108, 9440150615

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, రాజమహేంద్రవరం
I.P.No.41/2019

Between:-
దొడ్డ వెంకటేశ్వరరావు ...**పిటిషనర్**
R1. వానపల్లి రమేష్, తండ్రి బంగారయ్య, హిందువు, వయస్సు 47 సం॥లు, సెకండ్ ఫ్లోర్, శ్రీ విధ్యా రెసిడెన్సి, ఆళ్వార్ నగర్, లాలాచెరువు, రాజమహేంద్రవరం.
R2. ఒగ్గుశివ, తండ్రి రాము, హిందువు, వయస్సు 42 సం॥లు, డోర్‌నెం.11-106/1, రామాలయం వీధి, జి. మామిడాడ.
...**రెస్పాండెంట్స్**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, పైన చెప్పబడిన I.P.No.41/2019 వ్యాజ్యంలో రెస్పాండెంట్స్ ఇద్దరూ శ్రీ కోర్టువారు పంపిన నోటీసులు తీసుకోకుండా ఉద్వేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్న కారణంగా పబ్లికేషన్ ద్వారా నోటీసులుకై శ్రీ కోర్టు వారు అనుమతించారు. కావున పై నెంబరు వ్యాజ్యం ది.22-01-2026వ తేదికి వాయిదా ఉండి యున్నది. కావున సదరు **22-01-2026**వ తేదిన ఉదయం **10.30లకు** పై ఇరువురు స్వయంగా గాని అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై తమ వివరణ ఇచ్చుకోగలరు. లేనియెడల పై IP.గ్రంధమును శ్రీ కోర్టు వారు రెస్పాండెంట్స్ పరోక్షమున తీర్మానం చేయుదురు.

ఎ.అనంతశర్మ,
అడ్వకేట్
రాజమహేంద్రవరం రాజమహేంద్రవరం
22-12-2025 సెల్.9494962665

మహారాజశ్రీ 6వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,రాజమహేంద్రవరం
FDP.No.4/2025 in OS.No.79/2024

Between:-
Gonaboina Srinu ...**Petitioner/Plaintiff**
And
1. Maddu Poleswara Rao,S/o. Venkata Lingam, Business, Hindu, aged 57years, D.No.7-101,Near Water Tank, Raghunadhapuram village, Rajanagaram Mandal,E.G.Dist.,
2. Maddu Genesh Prasad, S/o. Poleswara Rao, Business, Hindu, Ages34 years, D.No.7-101,Near Water Tank, Raghunadhapuram village, Rajanagaram Mandal,E.G.Dist.,
...**1,2 Respondents/Defendants**

పై నంబరు గ్రందంలోలో 1,2 రెస్పాండెంట్స్/ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 5-1-2026 సం॥రం తేదీ ఉదయం 10.30ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రందంలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు గ్రందంను మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

ఎ.కె.భాలసుందర్
రాజమండ్రి అడ్వకేట్,రాజమండ్రి
ది.22-12-2025 సెల్.9849189686

మహారాజశ్రీ 6వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
O.S.No. 135/2025

Between:-
M/s Bank of Baroda Hukumpeta Branch. ...**Plaintiff**
and
D1. Sri Yendru Pallaya,S/o.Joga Rao, Aged about 51years, Occ.Agriculture R./o.D.No.22-11, VetlaPalem, Samarlakota Mandal, East Godavari, AndhraPradesh.
D2. Mrs Yendru Sujatha, W/o. Sri Yendru Pallaya Aged about 40years, Occ.Agriculture R./o.D.No.22-11, VetlaPalem, Samarlakota Mandal, East Godavari, AndhraPradesh.
...**1,2,Defendants**

పై నంబరు దావాలో 1,2 డిఫెండెంట్సు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.24-12-2025 సం॥రం** తేదీ ఉదయం**10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వు ప్రకారం)
యం.శ్రీనివాస్
కర్రా హనుమంతరావు
కె.వి.ప్రసాద్
అడ్వకేట్స్, రాజమండ్రి